



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

## తెలంగాణ



RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.

సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | మంగళవారం 1, ఏప్రిల్ 2025 | హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-




# అణు ఒప్పందాలపై ట్రంప్ వార్నింగ్

అణ్వాయుధాల అభివృద్ధి విషయంలో ఇరాన్-అమెరికా మధ్య మళ్లీ ఉద్రిక్తతలు రాజుకున్నాయి. అణు ఒప్పందానికి అంగీకరించకపోతే టెహ్రాన్‌లో బాంబుల వర్షం కురిపిస్తామన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ ధీటుగా స్పందించింది. అమెరికా స్థావరాలపై దాడులు చేయడానికి తమ క్షిపణులు సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేసింది. వైమానిక దాడులకు చిక్కకుండా భూగర్భ సౌకర్యాలలో ఉంచిన లాంఛర్లలో క్షిపణులు లోడ్ చేసి ఉంచినట్లు ది టెహ్రాన్ టైమ్స్ ప్రచురించింది. అత్యవసర పరిస్థితులు ఎదురైతే అమెరికా సంబంధిత ప్రాంతాలపై దాడులు చేసేందుకు వాటిని ఉపయోగించనున్నట్లు ఆ కథనం పేర్కొంది.

ఎడిటర్ డా॥అనిల్ కుమార్

## మిసైల్స్‌తో ఇరాన్ రెడీ

- ఇరు దేశాల మధ్య అణు సంఘర్షణలు
- ఇరాన్ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయొద్దు
- గన్‌పౌడర్ డిపోలో నిప్పురవ్వగా మారుతాం
- హెచ్చరించిన ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఖలీబాఫ్
- అమెరికా స్థావరాలను ధ్వంసం చేసేందుకు క్షిపణులు
- వివరాలు బయటపెట్టిన పలు మీడియా కథనాలు
- చెప్పినట్టు వినకుంటే బాంబు దాడులు చేస్తాం
- సీరియస్‌గా హెచ్చరించిన అమెరికా ప్రెసిడెంట్

వివరాలు 2లో

# హైదరాబాద్ లో 'వాన్‌గార్డ్' గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్



అక్షర విజేత, హైదరాబాద్:

ప్రపంచంలోని ప్రఖ్యాత ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ 'వాన్‌గార్డ్' హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. వాన్‌గార్డ్ మన దేశంలో నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో వాన్‌గార్డ్ ప్రతినిధి బృందం నేడు సమావేశమైంది. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ ప్రకటించింది. ఈ సంస్థ సీఈఓ సలీం రాంజీ , ఐటీ డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్ , చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్ , జీసీసీ వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు వాన్‌గార్డ్ తెలిపింది.

వివరాలు 2లో

# తెలంగాణలో నాలుగు రోజులు వర్షాలు






# ప్రధాని మోడీ ప్రయివేటు సెక్రటరీగా నిధి తివారీ..

అక్షర విజేత, హైదరాబాద్:

ప్రధాని నరేంద్ర మోడీకి పీఎస్ (ప్రయివేటు సెక్రటరీగా)గా ఐఏఎస్ అధికారిణి నిధి తివారీ నియామకం అయ్యారు. ఈ మేరకు తాజాగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర క్యాబినెట్ అపాయింట్ మెంట్స్ కమిటీ ఆమె నియామకాన్ని ఆమోదించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఐఎఫ్ఎస్ అధికారి నిధి తివారి ప్రస్తుతం ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్నారు.

వివరాలు 2లో

# రాజీవ్ యువ వికాసం.. పథకం గడువు పొడగింపు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




# ఆ భూమి ప్రభుత్వానిదే..

- న్యాయ పోరాటంలో గెలిచాం..తేల్చి చెప్పిన సర్కార్
- కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలకు భూమి యజమాని ప్రభుత్వమే
- ప్రైవేటు సంస్థకు 21 ఏళ్ల కిత్రం కేటాయించిన భూమి
- న్యాయపోరాటం ద్వారా దక్కించుకున్న ప్రభుత్వం
- అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు (లేక్) లేదని స్పష్టం
- ప్రెస్ నోట్ ద్వారా వివరణ ఇచ్చిన ప్రభుత్వం
- ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే
- ప్రాజెక్టులో సెంట్రల్ యూనివర్సిటీ భూమి లేదు..

అక్షర విజేత, హైదరాబాద్:

హైదరాబాద్- రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై యాజమాన్యం తనదేనని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం.. 2004లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రైవేటు సంస్థకు ఈ భూమిని కేటాయించింది. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోని కేసుల్లో చట్టపరంగా గెలవడం ద్వారా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుంది. ఆ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (సెంట్రల్ యూనివర్సిటీ)ది కాదని తేలింది.. ఈ భూమిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ఏ చెరువు (లేక్) లేదు.. కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను దెబ్బతీయదు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు 2లో






# వేగంగా కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు

- సమన్వయంలో సహాయక చర్యలు
- సొరంగంలో మట్టిని తొలగిస్తున్న రెస్క్యూ టీమ్

అక్షర విజేత, అమ్రాబాద్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఆరుగురు ఆచూకీ కోసం నిరంతరం సహాయక చర్యలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. సోమవారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ లో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాద ప్రదేశంలో నిరంతరాయంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు, కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణను వేగవంతం చేసి, సహాయక చర్యలను మరింత సమర్ధవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సమన్వయంలో సహాయక చర్యలుసమీక్ష సమావేశంలో శివశంకర్ లోతేటి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తుందని ,ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీ ఆర్ఎఫ్, హైడ్రా,సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లోను 24 గంటల పాటు శ్రమిస్తు న్నరని వివరించారు. సహాయక బృందాలు, నిపుణులు సమన్వయంతో పనిచేస్తూ, మైనింగ్ ప్రమాదాల్లో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించుకుంటూ,

వివరాలు 2లో

# హైదరాబాద్‌లో 'వాన్‌గార్డ్' గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్

రాబోయే 4 సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులతో నిర్వహిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు సేవలు అందిస్తోంది.హైదరాబాద్ లో వాన్‌గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్? హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%), డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ప్రణాళికను సిద్ధం చేస్తోంది. హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుకు వాన్‌గార్డ్ ముందుకు రావటం సంతోషకరమైన పరిణామంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని వివరించారు.జీసీసీ నెలకొల్పడానికి ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు హైదరాబాద్ అనుకూలమైన వాతావరణం కలిగి ఉందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్‌ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నామని తెలిపారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ టెక్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

# ప్రధాని మోడీ ప్రయివేటు సెక్రటరీగా నిధి తివారీ..

2014 బ్యాచ్ ఐఎఎస్ అధికారిణి అయిన నిధి తివారీ, 2023 జనవరి నుంచి పీఎంవోలో డిప్యూటీ సెక్రటరీగా పని చేస్తున్నారు. అంతకు ముందు విదేశాంగ మంత్రిత్వ శాఖలోని, ఆమె అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగంలో పనిచేశారు. నిధి తివారీ వారణాసిలోని మహ్మూర్‌గంజ్‌కు చెందినవారు. నిధి 2013లో సివిల్ సర్వీసెస్ పరీక్షలో 96వ ర్యాంక్ సాధించారు. యూపీఎస్సీ ఉత్తీర్ణత సాధించడానికి ముందు, ఆమె వారణాసిలో అసిస్టెంట్ కమిషనర్ (కమర్షియల్ టాక్స్)గా పనిచేశారు.

# రాజీవ్ యువ వికాసం పథకం గడువు పొడగింపు

**అక్షర విజేత, హైదరాబాద్:**

రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. సోమవారం సాయంత్రం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలు చేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని, నిరుద్యోగులకు సేవ చేసే భాగ్యం ఈ పథకం ద్వారా అధికారులకు కలుగుతుందని డిప్యూటీ సీఎం సూచించారు.దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకునేందుకు యువత కష్టపడ్డారు. చిన్న పొరపాటు వచ్చిన అధికారులు వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ అన్ని వర్గాల గురించి ఆలోచించి మొదటిసారి చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఇది అన్నారు.గతంలో మంజూరీ అయినా చివరి వరకు నిధులు విడుదల చేయలేదని అన్నారు. ధరఖాస్తుధారులు ఎంపీడీఓ కార్యాలయాలు, మునిసిపాలిటీలో నేరుగా ధరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. మంత్రులు జిల్లాలకు వచ్చినప్పుడు పథకానికి సంబంధించిన ప్రగతి సమాచారం అందించి వారి నుంచి సలహాలు తీసుకోవాలని కోరారు.ఎమ్మెల్యేలకు పథకానికి సంబందించిన పూర్తి సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. వరుస సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు గడువు పెంచాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2న అర్హులకు శాంక్షన్ లెటర్లు ఇవ్వాలని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండింగ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి జిల్లాలో ఒక యువ అధికారిని నియమించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

# తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

**అక్షర విజేత, హైదరాబాద్:**

తెలంగాణలో రాగల నాలుగు రోజుల పాటు పలుచోట్ల పలుచోట్ల వడగళ్ల వానలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ద్రోణి ప్రభావం కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. రేపటి నుంచి వచ్చే నాలుగు రోజులు క్రమంగా రెండు నుంచి నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం నాడు నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో అక్కడకు ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది.బుధవారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని.. వికారాబాద్, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగళ్లు కురుస్తాయని హెచ్చరించింది.

**అరెంజ్ అలెర్ట్**

నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నల్గొండ, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.గురువారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగళ్లు పడే ఛాన్స్ ఉందంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వానలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.

# అణు ఒప్పందాలపై ట్రంప్ వార్నింగ్

**అమెరికా ఓవరాక్షన్ ఆపాలి..**

మరోవైపు అమెరికా సైనిక చర్య విస్తృత సంఘర్షణకు దారితీస్తుందని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బాగర్ ఖలీబాఫ్ అన్నారు. ఇరాన్ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తే, అది గన్‌పౌడర్ డిపోలో నిప్పురవ్వగా మారుతుందని హెచ్చరించారు. ఇదిలా ఉండగా మధ్యప్రాచ్యంలో అమెరికా స్థావరాలను ధ్వంసం చేసే సామర్థ్యం ఉన్న క్షిపణులను ఉంచిన సొరంగాలను ది ఇరాన్ అబ్జర్వర్ సంస్థ పోస్టు చేసింది.

**ఒప్పుకోకుంటే టెహ్రాన్‌పై దాడులు..**

అణు ఒప్పందం విషయంలో అగ్రరాజ్యం ప్రత్యక్ష చర్చల ఆహ్వానాన్ని



తిరస్కరించినట్లు ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ తెలిపారు. ఈ విషయంలో ప్రత్యక్షంగా కాకుండా, పరోక్ష మార్గంలో చర్చలు జరిపేందుకు సిద్ధమని చెప్పారు. దీనిపై స్పందించిన ట్రంప్, అణుఒప్పందానికి అంగీకరించకుంటే టెహ్రాన్‌పై కఠిన ఆంక్షలు సహా సైనిక చర్య తీసుకునేందుకు ఉపేక్షించబోమని వ్యాఖ్యానించారు. దీనిపై ట్రంప్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ టెహ్రాన్‌పై బెదిరింపులకు దిగారు. ఒకవేళ అణుఒప్పందం కుదుర్చుకునేందుకు టెహ్రాన్ నిరాకరిస్తే బాంబు దాడులు తప్పవని తెలిపారు. ఆ దేశంపై మునుపెన్నడూ ఎరుగని రీతిలో ఇవి జరుగుతాయయని హెచ్చరించారు. టెహ్రాన్‌పై కఠిన ఆంక్షలు తీసుకునేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అయితే, ఇరాన్‌తో పరోక్ష చర్చలకు అంగీకరిస్తారా? లేదా అనేదానిపై మాత్రం ట్రంప్ స్పష్టతనివ్వలేదు.

**పరోక్ష చర్చలు విఫలం..**

కాగా, ట్రంప్ మొదటి హయాంలో ఇరాన్‌తో సంబంధాలు అంతంత మాత్రంగానే సాగాయి. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2018లో అణు ఒప్పందం నుంచి అమెరికా వైదొలిగింది. టెహ్రాన్‌పై ఆంక్షలు విధించింది. అప్పటినుంచి అనేక ఏళ్లుగా పరోక్ష చర్చలు విఫలమయ్యాయి. ఈ క్రమంలోనే మరోసారి అణు ఒప్పందం కుదుర్చుకునేందుకు ట్రంప్ ఇటీవల సంసిద్ధత వ్యక్తం చేశారు.

# వేగంగా కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు

## సమన్వయంలో సహాయక చర్యలు
## సొరంగంలో మట్టిని తొలగిస్తున్న రెస్క్యూ టీమ్

వారి సలహాలు సూచనలు తీసుకుంటూ సహాయ క చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

**సొరంగంలో మట్టిని తొలగిస్తున్న రెస్క్యూ టీమ్**

ప్రస్తుతం టన్నెల్ లో కన్వేయర్ బెల్ట్ ను 13630 మీటర్ల నుండి 13730 వరకు(వంద మీటర్లు) పునరుద్ధరిస్తున్నట్లు తద్వారా టన్నెల్ లోపల ఎస్కవేటర్ల సహాయంతో సొరంగం లోపల ఉన్న మట్టిని బయటికి తరలించడానికి పనులను కొనసాగిస్తున్నట్లు శివశంకర్ తెలిపారు. సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్య లో దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది టన్నెల్లోపల సహాయక చర్యలకు అడ్డంకిగా ఉన్న స్టీల్ను కత్తిరించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు వివరించారు. సొరంగంలోని ఊట నీటిని ప్రతిరోజు అత్యధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటికి పంపించేస్తున్నట్లు తెలిపారు. సహాయక బృందాలు ప్రతినిత్యం తమకు కేటాయించిన పనిని దిగ్విజయంగా పూర్తి చేస్తూ సహాయక పనులను వేగవంతం చేస్తున్నారని కొనియాడారు.సహాయక సిబ్బంది పండుగలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొనడం అభినందనీయమని, వారి యొక్క స్ఫూర్తిని ప్రశంసించారు. మట్టి తవ్వకాలు కనుగుణంగా వెంటిలేషన్ పునరుద్ధరణ జరుగుతుందని, సహాయక సిబ్బందికి ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి సుదర్శన్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతి చంద్ర, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి, జె పి కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ భూమి ప్రభుత్వానిదే..

నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. ప్రస్తుత ప్రాజెక్ట్ ను వ్యతిరేకించే వారంతా కొందరు రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారుల (రియల్ ఎస్టేట్) ప్రయోజనాలకు అనుగుణంగా విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారు.. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచె గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25 లోని 400 ఎకరాల భూమికి సంబంధించి కొన్ని మీడియా సంస్థల్లో వచ్చిన తప్పుదోవ పట్టించే కథనాలు తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ (టీజీ ఐఐసీ) దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఆ భూమికి సంబంధించిన వాస్తవాలు ప్రజల ముందుంచుతున్నామని ప్రభుత్వం వివరాలు ప్రకటించింది

**ఇది చరిత్ర..**

2001లో చంద్రబాబు హయాంలో గచ్చిబౌలి స్టేడియం నిర్మాణం కోసం హెచ్‌సీయూకి చెందిన 2300 ఎకరాల నుంచి 40 ఎకరాలు తీసుకున్నారు. అలాగే, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐఎంజీ భారత్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని హెచ్‌సీయూ భూమిలో నుంచి మరో 400 ఎకరాలు కేటాయించారు. ఈ 400 ఎకరాల కేటాయింపును నిరసిస్తూ విద్యార్థులు ఆందోళన చేశారు. ఈ నిరసనల నేపథ్యంలో గోపన్‌పల్లి పరిధిలో ప్రత్యామ్నాయంగా 400 ఎకరాలు కేటాయించారు.అనంతరం.. గోపన్‌పల్లిలో కేటాయించిన భూమిలో తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెమెంటల్ రీసెర్చ్, ఎనిమల్ బయో టెక్నాలజీ రీసెర్చ్ కోసం 250 ఎకరాలు మంజూరు చేశారు. ఇదే భూమిలో టీఎన్‌జీవో కాలనీల కోసం రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు.అయితే, స్పోర్ట్స్ యూనివర్సిటీ కోసం ఐఎంజీ భారత్‌తో చేసుకున్న ఒప్పందాన్ని రాజశేఖర్‌రెడ్డి హయాంలోని ప్రభుత్వం టెండర్లు రద్దు చేసింది. ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ తన ప్రాజెక్టును ప్రారంభించక పోవడంతో 2006, నవంబరు 21న నాటి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం: 111080/1/2003 ప్రకారం ఆ కేటాయింపును రద్దు చేసి ఏపీ యూత్ అడ్వాన్స్‌మెంట్, టూరిజం అండ్ కల్చరల్ డిపార్ట్‌మెంట్‌కు దానిని కేటాయించింది.ఈ భూమి కేటాయింపులపై ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ హైకోర్టులో 2006లో రిట్ పిటిషన్ నంబర్ 24781/2006 దాఖలు చేసింది. ఈ న్యాయపోరాటం సుదీర్ఘ కాలం కొనసాగింది. రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఈ అంశాన్ని చాలా తీవ్రంగా పరిగణించింది. ఈ కేసులో (రిట్ పిటిషన్ నంబర్ 24781/2006) హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా 2024, మార్చి 7వ తేదీన ఉత్తర్వులు ఇచ్చింది.హైకోర్టు తీర్పును ఐఎంజీ అకడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (సీ) నంబర్ 9265/2024 ద్వారా సవాల్ చేసింది. ఈ పిటిషన్‌కు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం పోరాడింది. 2024, మే 3వ తేదీన గౌరవ సుప్రీంకోర్టు ఐఎంజీ అకడమీస్ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. దీంతో ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానికి దక్కింది.

దీంతో ప్రస్తుతం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఈ 400 ఎకరాలను స్వాధీనం చేసుకుంది. ఈ భూమిని వేలం వేసేందుకు సిద్ధమవుతున్నది. దీనిని నిరసిస్తూ హచ్‌సీయూ విద్యార్థులు మరోసారి ఆందోళన చేపట్టారు

# ప్రజలు,చిరు వ్యాపారులకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణాలు



- రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు టెండర్ పూర్తి...
- వేములవాడ జనాభా కనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తాం...
- కనీస వసతుల కల్పనకు 28 వార్డులకు రూ.10 లక్షల చొప్పున నిధులు...
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...
- ఒక కోటి 36 లక్షల నిధులతో వీధి విక్రయ మార్కెట్ జోన్, సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణాలకు భూమి పూజ...
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...

**అక్షర విజేత, వేములవాడ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

ప్రజలు, చిరు వ్యాపారులకు సౌకర్యంగా ఉండేలా వేములవాడలో వీధి విక్రయ మార్కెట్ జోన్ నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణంలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న వీధి విక్రయ మార్కెట్ జోన్ పనులకు, 56 లక్షల 50 వేల రూపాయలతో పట్టణంలోని 11, 12 వార్డుల్లో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీల నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో ప్రజలకు అందుబాటులోకి బైపాస్ రోడ్డులో గల కూరగాయల మార్కెట్లో రూ. 80 లక్షలతో 68 కూరగాయల స్టాల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతో ప్రజలు, మార్కెట్లో కూరగాయలు విక్రయిస్తున్న వారి కోరిక మేరకు నూతన నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు. ఎండాకాలం, వర్షాకాలం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఉన్న విధంగా స్టాల్స్ నిర్మిస్తున్నామని విప్ తెలిపారు. వేములవాడలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాన్ని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ప్రజల అవసరాలకు అనుగుణంగా దుకాణాల సముదాయాలు, మార్కెట్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రూ. 56 లక్షలతో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్ ల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. వేములవాడ పట్టణంలో ఉన్న 28 వార్డుల్లో ప్రతి వార్డులో రూ. 10 లక్షలతో కనీస అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులను చేపడతామని పేర్కొన్నారు.

**భూసేకరణకు రూ. 6 కోట్ల నిధులు..**

వేములవాడ పట్టణ ప్రజలతోపాటు రాజన్న భక్తులు సుదీర్ఘంగా ఎదురుచూస్తున్న మూడో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. భూసేకరణకు రూ. 6 కోట్ల నిధులు కేటాయించి కాంట్రాక్టర్లను ఒప్పించి పనులు ప్రారంభించామని తెలిపారు. రూ. 47 కోట్లతో రోడ్డు వెడల్పు చేయబోతున్నామని వివరించారు. రూ.76 కోట్లతో రాజన్న ఆలయ విస్తీర్ణకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని విప్ వెల్లడించారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని తెలిపారు. వేములవాడ పట్టణానికి నూతన ఆధ్యాత్మిక శోభను తీసుకురావడానికి కృషి చేస్తున్నానని ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు పోన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, అలాగే జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు. నిర్వాసితులకు ఏలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో మళ్లీపోయిన 20 కోట్ల వీటీడీఏ నిధులను తిరిగి తెప్పించి బద్ది పోచమ్మ ఆలయం వద్ద పనులను చేపడుతున్నామని గుర్తు చేశారు. వేములవాడ పట్టణంలో జంక్షన్ అభివృద్ధికి కృషి చేస్తానని, అంబేద్కర్ చౌరస్తా వద్ద కొత్త శోభ సంతరించుకునేలా నూతన పార్క్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని త్వరలోనే ఆవిష్కరించబోతున్నామని ప్రకటించారు. మూల వాగులో గుడి చెరువులో మురుగునీరు కలవకుండా ఇప్పటికే పనులు ప్రారంభించామని గుర్తు చేశారు. రూ.1 కోటి 50 లక్షలతో బస్తీ దవాఖాన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, 80 లక్షలతో తిప్పాపూర్ వెళ్లే రోడ్డుకు ట్రాక్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందనీ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి సొసైటీ చైర్మెన్ త్యార్ల రమేష్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి-మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి





**అక్షరవిజేత,పాపన్నపేట**

పాపన్నపేట మండలం కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ ను సోమవారం ఉదయం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఎం పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లు పరామర్శించారు.

కొత్తపల్లి పిఎసిఎస్ చైర్మన్ త్యార్ల రమేష్ గారి సతీమణి సుజాత ప్రమాదవశాత్తు ఆదివారం మరణించడంతో వారి ఇంటికి వెళ్లి త్యార్ల రమేష్, వారి కుమారుడు అజయ్ లను పద్మాదేవేందర్ రెడ్డి,సుభాష్ రెడ్డి లు పరమర్శించారు. దౌలాపూర్ గ్రామానికి చెందిన రాజా శ్రీధర్ రెడ్డి మరణించడంతో వారి ఇంటికి వెళ్లి శ్రీధర్ రెడ్డి సతీమణిని, వారి కుమారుడు శ్రీకాంత్ రెడ్డి ని పద్మాదేవేందర్ రెడ్డి,సుభాష్ రెడ్డి లు పరామర్శించి, వారిని ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు. వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు అకిరెడ్డి కృష్ణారెడ్డి,మామిళ్ల ఆంజనేయులు, కృష్ణగౌడ్, ఏడు పాయల మాజీ చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, మండల సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు కుమ్మరి జగన్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు గడీల శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ లు చావ బాపారావు, టి గురుమూర్తి గౌడ్, మఠ్రి లింగారెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నవీన్ గౌడ్, శ్రీనాథ్ రావు, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు వడ్ల కుబేర్,

నాయకులు సొంగ దుర్గయ్య,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్త వెంకటేశం,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివారెడ్డి పేట్ లో ఘనంగా పవిత్ర రంజాన్ వేడుకలు

**ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలి**
**శివారెడ్డి పెట్ వాసి ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ ఇక్బాల్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శివారెడ్డి పెట్ లో ఘనంగా పవిత్ర వేడుకలను జరుపుకున్నామని శివారెడ్డి పెట్ వాసి ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ ఇక్బాల్ అన్నారు. సోమ వారం పవిత్ర రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ వేడుకలను జరుపుకు న్నామని సయ్యద్ ఇక్బాల్ పేర్కొన్నారు. నమాజ్ తర్వాత ముస్లింలు ముస్లిం ఇతరులను ఒకరినొకరు కలుసుకొని ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నామని అన్నారు. రంజాన్ రోజు షేర్ ఖుర్మ అనబడే మధురమైన సేమియాను తప్పక వడ్డీ ఆత్మీయులకు తినిపిస్తామని అన్నారు. ఖురాన్ ప్రకారం తాము సంపాదించిన దానిలో కొంత భాగం పేదవారికి దానధర్మం చేయాలని అన్నారు. ఖురాన్ సిద్ధాంతం ప్రకారం బట్టలు, గోధుమలు, సేమియా, పండ్లు, బంగారం దానధర్మం చేయాలని అన్నారు. రంజాన్ సందర్భంగా ప్రతి సంవత్సరం పేదవారికి సంపాదించిన దానిలో కొంత దానధర్మం చేస్తామని ఆయన అన్నారు. పేదవారికి దానధర్మం చేయడంతో పండుగ రోజు పేదవారు ఉపాసం ఉండకుండా కడుపునిండా తింటారని ఆయన అన్నారు. ఆకలి అంటే ఎంత ఖటోరంగా ఉంటుందో రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటే తెలుస్తుందని, ఎవ్వరు ఉపవాసం ఉండకూడదని సదుద్దేశంతో పేదవారికి దానధర్మం చేస్తామని అన్నారు. మానవీయ విలువలను తెలియజేసే ఖురాన్ ను రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు చదవాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలన్నదే మా ఉద్దేశమని ఆయన అన్నారు. నమాజ్ ప్రార్థనలో సయ్యద్ ఇక్బాల్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ఉమాకేదారీశ్వర క్షేత్రం 42వ వార్షికోత్సవం

**హాజరైన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**
**ప్రత్యేక పూజలు నిర్వహించిన రంగంపేట పీఠాధిపతి**
**శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామి**
**58 మంది దంపతులతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు**





**అక్షరవిజేత,పాపన్నపేట**

పాపన్నపేట మండల పరిధిలోని నాగసానిపల్లిలో కొలువుదీరిన శ్రీ ఉమాకేదారీశ్వర క్షేత్రం 42 వ ఆలయ వార్షికోత్సవం సోమవారం అత్యంత ఘనంగా వైభవంగా జరిగింది. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఉమాకేదారీశ్వరుణ్ణి దర్శించుకొని మదనానంద సరస్వతీ స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. పరమహంసపరివ్రాజకచార్యులు శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతీ స్వామివారి ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవం నిర్వహించారు. ఉమాకేదారీశ్వరి ఆలయంలో స్వామి మదనానంద సరస్వతీ స్వామి ప్రత్యేక పూజలునిర్వహించారు. సోమవారం ఉదయం 6 గంటల నుండి 10 వరకు మంటప ప్రవేశం, పుణ్యాహవచనం,10 నుండి మధ్యాహ్నం 1 వరకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం,దత్తాత్రేయ స్వామి,సంతోషి మాతలకు విశేష పూజలు, కుంకుమార్చన, మంగలహారతి,మంత్రపుష్పం,మహానైవేద్యం, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు.అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.శ్రీ ఉమాకేదారీశ్వర భక్త బృందం, స్వామివారి శిష్యబృందం,భక్తులు, గ్రామ ప్రజల సహకారంతో ఆలయ వార్షికోత్సవం నిర్వహించగా,భక్తులు పెద్దఎత్తున ఆలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని,స్వామివారి కృపకు పాత్రులయ్యారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ,రాము శర్మ,శ్యామ్ సుందర్ శర్మ,చంద్రశేఖర్ శర్మ,భార్గవ శర్మ,సుమన్ శర్మ,ఏడుపాయల మాజీ చైర్మన్ పార్శీ నర్సింలు,ఎర్రం రవీందర్,దిమ్మయ్యగారి హమయ్య,భూషణం,

ఇంద్రసేనారెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

సాధన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కో ఆర్డినేటర్ మదుసుధన్ అధ్యక్షతన సోమవారం గంగాపుత్ర సంఘం లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాల్య వివాహాల నిర్మూలన,బాల కార్మికుల నిర్మూలన,బాల బాలికల అక్రమ రవాణా,బాల బాలికలపై జరుగుతున్న హింస నిర్మూలన వంటి వాటిపైన ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గంగపుత్ర సంఘం పల్లి కొండ అన్నయ్య మాట్లాడుతూ సాధన స్వచ్ఛంద సంస్థ చేపడుతున్న కార్యక్రమాలకు తమ యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కలిగి ఉండాలి తెలిపారు. చరణ్ సింగ్ మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని జిల్లా మండలం గా తీర్చిదిద్దుటకు వ్యవస్థ గా ఏర్పడి కలిసి పని చేయాలని తెలిపారు. బీసీటియు వినోద్ మాట్లాడుతూ చట్టలపై అవగాహనా పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమనికి నవిపెట్ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ చరణ్ సింగ్, బింగల్ సి ఎస్ ఎం నిరీక్షణ, నగరంలోని అన్ని స్థానిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి తలంబ్రాల దీక్షలో మాజీ సర్పంచ్ రాములుగౌడ్ దంపతులు

**గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు**
**ప్రతి ఇంటిలో కోటి తలంబ్రాలు దీక్ష ఓ యజ్ఞంలా జరుగుతుంది**



**అక్షర విజేత గజ్వేల్:**

భద్రాచల సీతారాముల కళ్యానానికి అందించే కోటి తలంబ్రాల దీక్షలో సోమవారం రోజు మార్కుక్ మండలం అంగడికిష్టాపూర్ మాజీ సర్పంచ్ దుద్దెడలక్ష్మి రాములు గౌడ్ దంపతులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను వలిచారు. అనంతరం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు కి అందజేసి రామభక్తిని చాటుకున్నారు.అనంతరం మాజీ సర్పంచ్ దుద్దెడ లక్ష్మి రాములు గౌడ్ దంపతులు మాట్లాడుతూ మా చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల కళ్యానానికి వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని కూడా బాగా స్వాములను చేసిన రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోగం అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ దైవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# నగరంలో బందోబస్తును పర్యవేక్షించిన సీపీ



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని ఈద్గాలు,మసీద్ ల వద్ద బందోబస్తును నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయిచైతన్య పర్యవేక్షించారు. ఐదో టౌన్ పరిధిలోని శాంతినగర్ ఈద్గా,వన్ టౌన్ పరిధిలోని కచ్చియా మసీద్ తోపాటు బోధన్ లోని ఈద్గా వద్ద బందోబస్తును పర్యవేక్షించారు. నిజామాబాద్ నగరంలోని శంభునిగుడి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సీపీ వెంట అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, నిజామాబాద్, బోధన్ ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, శ్రీనివాస్,ట్రాఫిక్ ఏసీపీ నారాయణ, సీఐలు,ఎస్సై లు తదితరులున్నారు.



# ఏబీవీపీ ఆధ్వర్యంలో.. పాలిటెక్నిక్ ఎంట్రన్స్ శిక్షణ




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ఏబీవీపీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థ అయిన ఏబీవీపీ విద్యార్థుల్లో దేశభక్తి,జాతీయ భావాన్ని పెంపొందిస్తూ ఎంతోమందిని దేశభక్తులకు తీర్చిదిద్దుతూ స్ఫూర్తిగా నిలిచిందన్నారు.విద్యార్థి సంఘాలు అంటే కేవలం ఆందోళనలు అనే సంస్కృతి ఉండేదని, 1949లో ఏబీవీపీ ఆవిర్భావం నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని,ఇందులో భాగంగానే పాలిటెక్నిక్ ఉచిత బోధన తరగతులు నిర్వహిస్తోందన్నారు.1982లో కేవలం రెండు కేంద్రాలతో ప్రారంభమైన బోధన తరగతులు నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కొనసాగుతున్నాయని తెలిపారు.వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఖలీల్ వాడీలోని ఎస్ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో శిక్షణ తరగతులు కొనసాగుతాయన్నారు. సమావేశంలో నగర కార్యదర్శి బాల కృష్ణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నరేందర్,కంఠేశ్వర్ జోనల్ ఇన్ చార్జి దుర్గా దాస్, రంజిత్, అభినవ్, ఇంద్రసేన, జయేంద్ర వర్ధన్, అలంకార్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవిత్ర రంజాన్ వేడుకలు



అక్షర విజేత కృష్ణ

కృష్ణ మండలకేంద్రంలో వివిధ గ్రామాలలో పవిత్ర రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నామని నమాజ్ తర్వాత ముస్లింలు ముస్లిం ఇతరులను ఒకరినొకరు కలుసుకొని ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నామని అన్నారు. రంజాన్ రోజు షేర్ ఖుర్మ అనబడే మధురమైన సేమియాను తప్పక వడ్డీ ఆత్మీయులకు తినిపిస్తామని ఖురాన్ ప్రకారం తాము సంపాదించిన దానిలో కొంత భాగం పేదవారికి దానధర్మం చేయాలని చేస్తామని ఖురాన్ సిద్ధాంతం ప్రకారం బట్టలు, గోధుమలు, సేమియా, పండ్లు, బంగారం దానధర్మం చేయాలని అన్నారు. రంజాన్ సందర్భంగా ప్రతి సంవత్సరం పేదవారికి సంపాదించిన దానిలో కొంత దానధర్మం చేస్తామని ముస్లిం పెద్దలు తెలిపారు పేదవారికి దానధర్మం చేయడంతో పండుగ రోజు పేదవారు ఉపాసం ఉండకుండా కడుపునిండా తింటారని అన్నారు. ఆకలి అంటే ఎంత ఖటోరంగా ఉంటుందో రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటే తెలుస్తుందని, ఎవ్వరు ఉపవాసం ఉండకూడదని సదుద్దేశంతో పేదవారికి దానధర్మం చేస్తామని అన్నారు. మానవీయ విలువలను తెలియజేసే ఖురాన్ ను రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు చదవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలన్నదే మా ఉద్దేశమని తెలిపారు ఈ కార్యక్రమం లో ముస్లిం పెద్దలు నమాజ్ ప్రార్థనలో పాల్గొన్నారు



## కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్‌ను పరామర్శించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





అక్షరవిజేత, పాపన్నపేట

పాపన్నపేట మండలం కొత్తపల్లి ఎఫ్ఎసిఎస్ సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ ను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పరామర్శించారు. సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ సతీమణి సుజాత ప్రమాదవశాత్తుగా ఆదివారం మరణించడంతో, కొత్తపల్లిలోని రమేష్ సగృహానికి సోమవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే రోహిత్ రావు చేరుకొని త్యార్ల రమేష్,వారి కుమారుడు అజయ్ లను పరామర్శించారు. సుజాత ప్రమాదవశాత్తు మరణం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సుజాత మరణం రమేష్ కు తీరని లోటు అని, మనోధైర్యంగా ఉండి ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని రమేష్ కు మనోధైర్యాన్ని,భరోసాను ఇస్తూ ఓదార్చారు. అనంతరం ఇటీవల మరణించిన గాంధారిపల్లి థామస్ రెడ్డి కుటుంబ సభ్యులను,కుర్తివాడలో ఇటీవల మరణించిన పట్లోళ్ల చంద్రప్ప కుటుంబ సభ్యులను వారి కుమారుడు పట్లోళ్ల నాగరాజు ను ఎమ్మెల్యే రోహిత్ రావు పరామర్శించారు. ఇటీవల సోదర వియోగం పొందిన వడ్డేపల్లి సంజీవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.దౌలాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన రాజా శ్రీధర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి వారి సతీమణి, కుమారుడు శ్రీకాంత్ రెడ్డి ని ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అరుణార్థి వెంకటరమణ, బొజ్జ పవన్, రాగి అశోక్,పబ్బతి ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, శేరి శ్రీకాంత్ రెడ్డి, తమ్మాయపల్లి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ దర్జి సుధాకర్,తదితర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## షర్బత్ కెనాల్ కాలువలో అడ్డంకులు తొలగించాలి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి

బోధన్ బేలాల్ చెరువు నుండి షర్బత్ కెనాల్ ద్వారా పంట పొలాలకు సాగు నీరు విడుదల చేస్తే ఆ నీళ్లు సాఫీగా పారకుండా కొందరు కాలువలో చెత్త వేస్తూ కాలువలపై అక్రమ కట్టడాలు కట్టడంవల్ల కాలువ నీరు సరిగా పారకుండా కాస్త రహదారులపైకి వస్తున్నాయని తెలుగుయువత నిజామాబాద్ పార్లమెంట్ బోధన్ ఇంచార్జ్ ఏతోండా రాజేందర్ అన్నారు.కాలువలపై కట్టడాలు కడుతున్నారని దుకాణాల చెత్త చెదారం కాలువలో వేయడం వలన మురికి నీళ్లు రోడ్లపై వస్తున్న కూడా ఎవరు కూడా ఎందుకు మౌనంగా ఉంటున్నారని ఆయన అన్నారు.కాలువల పై నిర్మించిన కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేశారు.కాలువలలో చెత్త చెదారం వేయకుండా సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరారు.

## అగ్నివీర్‌కు ఎంపికైన విష్ణు, శివలను సన్మానించిన బిజెపి పార్టీ నాయకులు




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని తరిగొపుల గ్రామానికి చెందిన అన్నదమ్ములు విష్ణు, శివ అగ్నివీర్ కు ఎంపికైన సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు వారి గ్రామానికి వెళ్లి సన్మానించారు. సోమవారం బిజెపి పార్టీ దారూర్ మండల మాజీ అధ్యక్షుడు రమేష్, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్ ఎంపికైన విష్ణు, శివ అన్నదమ్ములను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధారూర్ మండలంలోని తరిగోపుల గ్రామానికి చెందిన అన్నదమ్ములు అగ్నివీరుకు ఎంపిక కావడం చాలా సంతోషమని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని, దేశం గురించి ఏదో చేయాలనే ఆలోచన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాజు కురుమ, బిజెపి పార్టీ నాయకులు, తరిగొపుల గ్రామానికి చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు

### నగరంలో రంజాన్ పండుగ సందడి
### కిటకిటలాడిన ఈద్గాలు
### ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నెల రోజులుగా ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులు సోమవారం రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. శాంతి సామరస్యాలకు ప్రతీక అయిన రంజాన్ పండుగను నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో ప్రత్యేక ప్రార్థనలతో ఘనంగా నిర్వహించారు. ప్రతీ యేటా ఈద్ ప్రార్థనలతో కోలా హలంగా దర్శనమిచ్చే ఈద్గాలు ఈ సంవత్సరం కూడా రంజాన్ సందర్భంగా కోలాహలంగా మారాయి. ఈద్గాలు, మసీదుల్లో ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనలతో కోలాహలంగా ఈద్గాలు ఉదయం నుంచి మారాయి. సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలను ముస్లింలు మనంగా జరుపుకున్నారు. ఎక్కడ చూసిన వాతావరణం కనిపించింది. నూతన వస్త్రాలను ధరించి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక ప్రార్థనలను ముస్లింలు అందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. %% రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ మాసం అంతా కఠిన నియమాలతో ఉపవాస దీక్ష పాటించిన ముస్లిం సోదరులు ఆదివారం నెలవంక కనిపించడంతో సోమవారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ సమీపంలో ఉన్న కచియ మసీదులో ఉదయం 8 గంటల నుంచి, జిల్లా ప్రాంగణంలో గల జామా మసీదులో ఉదయం 8 గంటల 30 నిమిషాల నుంచి, సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ శాంతినగర్ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనాలు నిర్వహించారు. ప్రవచనాలు ఖురాన్ పఠనం చేశారు. రంజాన్ పండుగ పురస్కరించుకుని ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ అంటూ కుటుంబ సభ్యులకు ఒకరికొకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారు. కుటుంబ సభ్యులచే ప్రత్యేక వంటకాలు పాయసం షీర్ కుర్మా విందు ఏర్పాటు చేశారు. రంజాన్ రోజు ప్రత్యేకంగా పేద ప్రజలకు దానధర్మాలు చేస్తే సకల శు భాలు కలుగుతాయని భావించి కొందరు ముస్లింలు పేదవారికి బట్టలు, బియ్యం దానం చేశారు. జాక్త్ పేరిట ప్రతి సంవత్సరం పేదవాళ్లకు బట్టలు నిత్యావసర సరుకులు దానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. నెల రోజుల పాటు ప్రతి రోజు దానధర్మాలు చేయడం వల్ల తెలియక చేసిన పాపాలు తొలిగిపోతాయని సంపూర్ణ దైవదర్శనం సిద్ధిస్తుందని ముస్లిం సోదరులు విశ్వసిస్తారు. ఉపవాస దీక్షను విరమించి, ప్రత్యేక ప్రార్ధనలు చేసి ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉ సందడి ండాలని ముస్లిం సోదరులు ఆకాంక్షించారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ఎన్నడూ లేని విధంగా ఈసారి రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాలో సామూహిక ప్రార్థనలతో సందడిగా మారింది. రంజాన్ మాసం భక్తి శ్రద్ధలతో ముగిసింది. ప్రార్థన మందిరాలు కళకళలాడాయి. జిల్లాలో ఈద్గాలు మసీదులు భక్తుల తాకిడి తో ఉదయం నుండి సందడిగా మారాయి. ముస్లిం సోదరులు కొత్త బట్టలు ధరించి, సుగంధం పన్నీరు పూసుకొని సామూహిక ప్రార్ధనలు నిర్వహించారు. షీర్ కుర్మా తదితర వంటకాలు ఆరగిస్తూ, కుటుంబ సభ్యుల మధ్య రంజాన్ వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు. వీధుల వెంట అలాయ్ బలాయ్ తీసుకోవడంతో రంజాన్ పండుగ సందడిగా మారింది. జిల్లా వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా జరిపారు.







# సునీల్ రెడ్డిపై అసత్యపు ప్రచారం సిగ్గు చేటు




**అక్షర విజేత, మోర్తాడ్ :**

కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజక వర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి నీ రాజకీయంగా ఎదుర్కోలేక సోషల్ మీడియా లో అసత్యపు దుష్ప్రచారం చేయిస్తున్న బాల్కొండ ఎంఎల్.ఎ ప్రశాంత్ రెడ్డి తీరును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని పిసిసి అధికార ప్రతినిది బాస వేణుగోపాల్ యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్మికుడిపై కాంగ్రెస్ నేత దౌర్జన్యమంటూ సోషల్ మీడియాలో టీఆర్ఎస్ అసత్యపు ప్రచారం చేయడం సిగ్గుచేటు వాస్తవాలు తెలియకుండా ఇలాంటివి ప్రచారం చేసి పైశాచిక ఆనందం పొందాలనుకుంటే బీ ఆర్ ఎస్ నాయకులంతా మూరు?లు ఎవరు ఉండరని ఇలాంటి దుష్ప్రచారాలు బాల్కొండ ప్రజలు క్షమించరని సమాజంలోని ఇలాంటి దుర్మార్గపు అసత్య ప్రచారాలను ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ప్రోత్సహించకూడదు అని అన్నారు ఆరెంజ్ ట్రావెల్స్ అనేది సునీల్ రెడ్డి ది వ్యక్తిగత వ్యాపార సమస్త అని వ్యాపార సంస్థలో ఎన్నో లాభాలు మాటలు ఉంటాయి ఇది పూర్తిగా వ్యక్తి గత సమస్త దానిని కూడా రాజకీయం చేస్తారా అని ప్రశ్నించారు. ఆరంజ్ ట్రావెల్స్ సంస్థలు దాదాపు 3,000 మందిపైగా ఉద్యోగులు ఉన్నారని 18 రాష్ట్రాల్లో వ్యాపార సంస్థలు ఉన్నాయి కరోనా సమయంలో దాదాపు 100 కోట్ల నష్టం వచ్చిన సమస్తను కాపాడుకుంటూ వస్తూ ఎంతోమంది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్నాడని మీలాగా ఇసుకను మోరము బట్టాపూర్ క్వారీ నీ దోచుకోనీ కోట్లాది రూపాయలను దోచుకోలేదని తన వ్యాపారం తను చేసుకుంటూ నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ ఆపదలో ఉన్న వారినీ ఆదుకుంటున్నాడని అది చూసి భరించలేక టిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారు ఎవడైతే వీడియో తీశాడో వాడిపై సిసిఎస్ లో ఫిర్యాదు చేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు శివననోళ్ళ శివకుమార్, డిసిసిబి డైరెక్టర్ మోత్కు భూమన్న, మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, ఎలాల్ శ్రీనివాస్, కెయంసి డైరెక్టర్ బుత్పురం మహిపాల్ సంకట గంగా నర్సయ్య. సేటిపల్లి ఆనంద్ . అర్గుల్ రమేష్ ఒడ్యాటి నవీన్ యాదవ్, ఎర్గట్ల అజయ్ లు పాల్గొన్నారు.

# ఈద్ వేళ చేతికి నల్ల రిబ్బన్ ధరించి ముస్లింల నిరసన



**అక్షర విజేత,ఏర్గట్ల:**

మండలంలోని నాగేంద్ర నగర్, గుమ్మిర్యాల్ గ్రామాల ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ పండుగను ఘనంగా నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనగా ముస్లింలు తమ చేతికి నల్ల రిబ్బన్ కట్టుకుని నమాజు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు 2024 పార్లమెంటులో ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో బిల్లును అడ్డుకోవాలని, అది ఆమోదం పొందితే ముస్లిం సమాజానికి నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ బిల్లును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన ఒలింపిక్ సంఘ జిల్లా అధ్యక్షులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నూతనంగా జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయిన మామిడ్ల సాయరెడ్డిని సోమవారం ఒలింపిక్ సంఘ జిల్లా అధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి తన స్వగృహం లో శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ సాయరెడ్డి స్వా హృదయుడు, సౌమ్యుడు అని మున్ముందు మరిన్ని పదవులు వరించాలని అన్నారు. అలాగే సేవా దృకృధంతో సేవా కార్యక్రమలు చేపట్టాలని, పేదలకు సేవ చేయాలాని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బోర్గం గ్రామ బీ అర్ ఎస్ అధ్యక్షులు ఈగ నర్సారెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గదారి సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు.

# బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 2నుండి పాదయాత్ర




**అక్షర విజేత, మోర్తాడ్ :**

బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2 నుంచి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాల్కొండ నియోజకవర్గంలో ఎంఎల్సి బల్మూరి వెంకట్ పర్యవేక్షణలో జరగబోయే జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నట్లు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు గౌరవ రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పిలుపుమేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత దేశం నేడు విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటుందని గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నదని రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి తీస్కోని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నదని అన్నారు. దేశ ప్రజలకు సమాన హక్కులు, సమ న్యాయం కల్పించాల్సిన కేంద్ర పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తూ నేటి బీజేపీ పాలకుల తీరు తీవ్ర ఆక్షేపనీయంగా ఉందన్నారు. రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను కాల రాస్తూ కట్టు, బొట్టు, తిండి, పూజ అన్నింటిపైన ఆంక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారని ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడి పైన ఉన్నదని అన్నారు. మన రాజ్యాంగాన్ని కాపాడుకుందామని మనకు అహింస, శాంతి సిద్ధాంతాలను అలవరచిన మహాత్మ గాంధీ స్మరించుకుందామని రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికి సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేత్కర్ ఆలోచనలను కాపాడుకుందామని అందుకే జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ నినాదాలతో ఉద్యమ కార్యాచరణ ఏఐసీసీ అగ్రనాయకత్వం రూపొందించిందని, 30 రాష్ట్రాలు, ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 5,97,608 గ్రామాల్లో మరియు 7,933 పట్టణాల్లో నివసిస్తూ భిన్నత్వంలో ఏకత్వంతో కూడన భారతదేశ నిర్మాణానికి కోటానుకోట్ల సంఖ్యలో దృఢ నిశ్చయంతో జీవితాలను కోనసాగిస్తున్న భారతీయులను ఏకం చేయడానికి పూనుకుందని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన ప్రకారం తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో జిల్లాలో తొలిసారిగా బాల్కొండ నియోజకవర్గంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భారత దేశం మన ఉమ్మడి భాధ్యతని భారత దేశం మన కుటుంబం, మన సమాజం, మన ఆశ,ఆకాంక్ష మనం అనే భావనే మన జాతీయతా జాతీయ భావనతో దృఢమైన సమాజాన్ని నిర్మిద్దామని రాజ్యాంగం చూపిన మార్గంలో పయనిద్దామని ఆయన పిలుపునిస్తూ బాల్కొండ నియోజకవర్గంలోని గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాదయాత్రలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేస్తారని అన్నారు. జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ ఒక నవ స్వతంత్ర పోరాటం అని స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వ్యతిరేక పోరాటంతో పాటుగా, అన్నిరకాల అణిచివేతలకు వ్యతిరేకంగా సాగిన సుదీర్ఘ పోరాటం,సిపాయిల తిరుగుబాటుతో మెదలుకొని మహాత్ముని నాయకత్వం వరకు భగత్ సింగ్, అశ్వకుల ఖాన్ త్యాగాల నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ దార్శనికత వైపు నెహ్రూ నిర్మించిన లక్ష్యాల నుండి సావిత్రిబాయ్ పూలే సామాజిక సేవ వైపు భారతదేశం ప్రయాణం చేసిందని అన్నారు. భారత స్వాతంత్ర ఉద్యమం కేవలం బ్రిటీష్ వారినే కాదు పేదరికాన్ని,ఆకలిని, నిరక్షరాస్యతను శత్రువులుగా భావించి దోపిడీకి అవకాశం లేని, అసమానతలకు అవకాశం లేని దేశాన్ని కోరుకుందని హింస లేని శాంతియుత విప్లవం భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టిందని తెలిపారు. ఇప్పుడు గౌతమ బుద్ధుడు స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్, మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పోరాటం స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పైన ఉందని ఆయన కోరారు. జై బాపు జై భీమ్ జై సంవిధానం కార్యక్రమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు నడుంబించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కిసాన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2 నుంచి నిర్వహించే రాజ్యాంగ పాదయాత్రలకు గాను నిజామాబాద్ జిల్లాలో కో ఆర్డినేటర్ల నియామకం

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**



ఏఐసీసీ ఆదేశాలు, పిసిసి పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 వ తేదీ నుండి ఏప్రిల్ 11వ తేదీ వరకు నిర్వహిస్తున్న రాజ్యాంగ పాదయాత్రలకు గాను నిజామాబాద్ జిల్లాలో కో ఆర్డినేటర్ లుగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, పిసిసి ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్ లను నియమించినట్లు జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి తెలిపారు. తాహెర్ బిన్ హందాన్ - నిజామాబాద్ రూరల్, బోధన్ నియోజక వర్గలకు కో ఆర్డినేటర్ గా, నగేశ్ రెడ్డి ు బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల కో ఆర్డినేటర్ గా శేఖర్ గౌడ్ ు నిజామాబాద్ అర్బన్, బాన్సువాడ నియోజకవర్గాల కో ఆర్డినేటర్ గా నియమించడం జరిగిందని పేర్కొన్నారు.

# రాష్ట్ర పదాధికారుల సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు



**అక్రర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్ లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర పదాధికారుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్ కులచారి , ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**అక్షర విజేత గరిడేపల్లి**

వక్స్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ర్యాలీమండలంలోని పొనుగోడు గ్రామంలో మొట్టమొదటిసారిగా ఈద్గాలో ముస్లిములు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పవిత్ర రంజాన్ పండుగ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ అల్లా దయతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, ప్రార్థనలతో ముగిసింది. జకాత్ పేరుతో సాటి వారిని ఆదుకునే దయా గుణంతో పేదలకు దుస్తులు నగదు దానధర్మాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వర్ఫ్బ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింలు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు జానీ నాగుల్ రఫీ రుతిన్ నజీర్ దస్తగిరి అజిత్ భాషా నహీం సైదా లల్లి తదితరులు పాల్గొన్నారు.



# బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు క్రీడల్లో రాణించాలి



## రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వివి రమణ



**అక్షర విజేత, గణపురం:**

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులుఉత్తమ ప్రదర్శన కనబరచుటకు కావలసిన మెలకువలనురాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వివి రమణ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండల పరిషత్ పాఠశాలలో సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ క్రీడాకారులని కలిసి ఆటపై మెలకువలను తెలియజేయడం జరిగింది. బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో ఆటతోపాటు క్రమశిక్షణ సీనియర్ క్రీడాకాలని గౌరవించడం మొదలగు విషయాలపై క్రీడాకారులకు వివరించడం జరిగింది. భూపాలపల్లి జిల్లాలో దాదాపు 15 గ్రామాల్లో సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ క్రీడాకారులు పెద్ద మొత్తంలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడను ఆడడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పట్ల ఆసక్తి తగ్గుతున్న ఈ సమయంలో మారుమూల గ్రామాలలో ఇంత మంది క్రీడాకారులు ప్రతిరోజు బాల్ బ్యాడ్మింటన్ ఆడడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఇంతమంది క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఆర్గనైజర్స్ తిరుపతి, సాంబయ్య, రవి ప్రోత్సాహకులను అభినందించడం జరిగింది. క్రీడా ప్రోత్సాకులు పిల్లల యొక్క అభివృద్ధి కోసం పాటుపడాలి కానీ సొంత నాయకత్వం కోసం ఇప్పుడు చూడకూడదని క్రీడాకారుల సంక్షేమమే ముఖ్యమని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు అయోధ్య శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ , కుమార్, టి రవి, పి రవి పాల్గొని క్రీడాకారులకు ప్రోత్సహించాలని కోరినారు. గణపురంలోని బాల్ బ్యాడ్మింటన్ సీనియర్ క్రీడాకారులు మోటాపోతుల చందర్ గౌడ్, మామిడి శక్తి రవీందర్, మోటపోతుల శివశంకర్ గౌడ్, అంజద్ టీచర్ సతీష్, మల్లేష్, సదయ్య, రాజయ్య, వెంకన్న, స్వామి మొదలగు సీనియర్ క్రీడాకారులు బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులైన సతీష్, అనిల్ మోహన్ ను శాలువలతో సత్కరించారు. అదేవిధంగా క్రీడాకారులందరూ రాష్ట్ర కార్యదర్శి వివి రమణను ఘనంగా సన్మానించారు.

# మండల కేంద్రంలో ఘనంగా రంజాన్ వేడుకలు



**అక్షరవిజేత,ఏర్గట్ల :**

మండల కేంద్రంలోని ఏర్గట్లలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. పండగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన తర్వాత ఒకరికొక్కరు ఆత్మీయంగా అలయ్- బలయ్ (ఆలింగనం)చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం మిత్రులు,కుటుంబ సభ్యులతో కలిసి తీపి పదార్థాలు సేవించి విందును ఆరగించారు. ఈ సందర్భంగా స్థానిక తాజా మాజీ జడ్పిటిసి గుల్లె రాజేశ్వర్ మైనార్టీ మిత్రులను కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

# మామడలో ఈద్ ముబారక్!.... ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ వేడుకలు



**అక్షరవిజేత మామడ:**

నెల రోజులు పాటు కఠిన ఉపవాస దీక్షలు చేసి సోమవారం రోజున రంజాన్ పండగ జరుపుకున్న ముస్లిం సోదర సోదరీమణులపై ఆ అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ మండలంలోని అన్ని గ్రామాల ఈద్గా ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు,ఖురాన్ ప్రవచనాలు చేసి అల్లాహ్ ఆశీస్సులు అందరి పై ఉండాలని కోరుకున్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఆనందంగా పరస్పరం ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# వేసవి దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

### మాజీ ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్



**అక్షర విజేత గరిడేపల్లి**

వేసవి దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో చనగాని వెంకట నరసయ్య జ్ఞాపకార్థం వివిఎన్ఆర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని హుజూర్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ తో కలసి ఆయన సోమవారం ప్రారంభించి ఆయన మాట్లాడాతు వివిఎన్ఆర్ సేవ ట్రస్టు ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించి సమాజ సేవయే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ట్రస్ట్ చైర్మన్ చనగాని పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాయిని గూడెం పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, చింతకాయల సైదులు, మండవ నాగేశ్వరరావు, పోలంపల్లి వేణు, గుండు రమణ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లికి మొక్కుల చెల్లింపు



**అక్షర విజేత ,గణపురం:**

గణపురం మండల కేంద్రంలోని ఎంతో మహిమ గలిగిన గ్రామ దేవత పోచమ్మ తల్లికి గణపురం మండల కేంద్రానికి చెందిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా మూడవసారి పదవీ బాధ్యతలు చేపట్టిన తాళ్లపల్లి గోవర్ధన గౌడ్ పోచమ్మ తల్లి అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామాలయ అర్చకులు ముసునూరు నరేష్ పోచమ్మ తల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# వన్ నేషన్ వన్ ఎలక్షన్ ముఖ్య కార్యకర్తల సమావేశం

అక్షర విజేత గరిడేపల్లి

గరిడేపల్లి మండల పరిధిలో జరిగిన ఓన్ నేషన్ ఓన్ ఎలక్షన్ ముఖ్య కార్యక్తల సమావేశం జరిగినది ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ ఆనంతు గురువ య్యా మాట్లాడుతు ప్రతి గ్రామములో కూడా ఓన్ నేషన్ ఓన్ ఎలక్షన్ గురుంచి వివరించాలని పార్టీ ఆ దేశానుసారం భూతు కనివినర్ లను కొరారు మండల పార్టీ అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు పోలిశెట్టి అంజయ్య చిత్తలురు సోమయ్య తాళ్ళ నరేష్ పల్లే సిద్దు చంద్ర శేఖర్ రెడ్డి జినిగల శ్రీనివాస్ సుందరి రమేష్ కాంపాటి రాజు ఉపేందర్ నరేష్ కృష్ణ నాగయ్య మొదలయన నాయకులు పాల్గొనడం జరిగినది



# పాతూర్ లో మల్లికార్జున స్వామి కళ్యాణం

### అగ్గి గుండాలు తొక్కిన భక్తులు



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాతూరు గ్రామ శివారు ప్రాంతంలో గుట్ట పైన మల్లన్న ఆలయం వద్ద మల్లికార్జున కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు.యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజు శివసత్తుల విన్యాసాలతో,పోతరాజుల నృత్యాలతో మల్లికార్జున కళ్యాణం భక్త జనం మధ్య అట్టహాసంగా జరిగింది.అనంతరం పెద్ద అగ్గి గుండం శివసత్తులు తొక్కడం జరిగింది.అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.ఒగ్గు కళాకారుడు పుల్లె శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఒగ్గు కథ నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు దర్శనం చేసుకోని,అగ్గిగుండం తొక్కడం జరిగింది.ఈ కార్యక్రమంలో శివసత్తులు, అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బిల్లుకు నిరసనగా నల్ల రిబ్బన్లు ధరించిన ముస్లింలు




**అక్రర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

రంజాన్ పండగ వేళ వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనగా జిల్లావ్యాప్తంగా సోమవారం ముస్లింలు తమ చేతికి నల్ల రిబ్బన్ ధరించి నిరసన తెలిపారు. జిల్లాకేంద్రంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు తాహెర్ బిన్ హందాన్ ఆధ్వర్యంలో వారు ప్లకార్డులు ప్రదర్శించి తమ నిరసన తెలిపారు. అన్ని మండలాల్లో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలుపుతూ వారు నమాజ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ సవరణ బిల్లును అడ్డుకోవాలని అన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే ముస్లిం సమాజానికి నష్టం కలుగుతుందని వారు పేర్కొన్నారు, తెలుగు రాష్ట్రల ప్రభుత్వాలు ఈ బిల్లును అడ్డుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తాహెర్ బిన్ హందాన్, ముజాహిద్ ఖాన్, సయ్యద్ నజీబ్ అలీ, మిజ్బా ఉద్దీన్, ఎంఎ ఫహీం తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో చలివేంద్రం ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్త





**అక్షర విజేత గజ్వేల్:**

ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అమర నాగేందర్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్ సీ రాజమౌళి, మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నంగునూరి సత్యనారాయణ,ఐ వి ఎఫ్ రాష్ట్ర నాయకులు పబ్బా చంద్రశేఖర్, కటకం శ్రీనివాస్, కొడిప్యాక నారాయణ,జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, గోలి సంతోష్, ఐ వి ఎఫ్ సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న, పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్ తో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా అనంతరం శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ఎన్ సీ రాజమౌళి కుటుంబ సభ్యుల సౌజన్యంతో శివాలయానికి రిచ్యువల్ బెల్ ని ( గుడి గంట) బహుకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి, నిర్మాణంలో ఉన్న శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అందరూ కోరుకున్నది నెరవేరాలని ఆకాంక్షించారు, ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని ఎండాకాలం ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఆర్యవైశ్యులకు అండగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో అత్తెల్లి కిషన్, ఆదిమూలం నారాయణ, జె శేఖర్,ప్రసాద్, సామ శ్రీధర్,దొంతుల సత్యనారాయణ, సంపత్, కొమురవెల్లి ప్రవీణ్, నోముల మహేందర్, బాలేష్, సంతోష్ ,ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ నాయకులు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**అక్షర విజేత గరిడేపల్లి**

సోమవారం కీతవారిగూడెంలో రంజాన్ సందర్భంగా గరిడేపల్లి మండల కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె చాంద్ మియా కి రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి ఎక్స్ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్ ఎక్స్ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కటకం రమేష్ మాజీ పిఎస్ఎస్ డైరెక్టర్ పెంద ముత్యాల గౌడ్ గుండు రామంజి ఇంకా కాంగ్రెస్ మండల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## గునుకుల పల్లెలో యువకునికి కత్తి పోటు



**అక్షర విజేత: చిగురుమామిడి:**

చిగురుమామిడి మండలంలోని గునుకులపల్లి గ్రామం లో ఉదయం 9 గంటల సమయంలో గ్రామ శివారులో గల శ్రీనివాస్ వ్యవసాయ భూమి వద్ద ఉండగా పాత కక్షలు మనసులో పెట్టుకుని హరికృష్ణ రెడ్డి అనే వ్యక్తి కత్తితో దాడి చేసినట్టుగా అందులో గాయపడిన శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు హరికృష్ణ రెడ్డి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ రాజేశ్ తెలిపారు.

# ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరపాలి

**- జిల్లా క్రైస్తవ మీడియా కన్వీనర్ పాస్టర్ సామ్యూల్ సన్**

**అక్షర విజేత గరిడేపల్లి**

వెలిదండ, క్రైస్తవ ప్రబోధకుడు, గ్రంథాల పరిశోధకుడిగా పేరొంది హైదరాబాద్ నగర కేంద్రంగా చేసుకొని ప్రపంచవ్యాప్తంగా సువార్తికుడిగా పని చేస్తున్న పగడాల ప్రవీణ్ గత మంగళవారం తెల్లవారుజామున అనుమానాస్పద స్థితిలో రాజమండ్రి సమీపంలో మరణించడం క్రైస్తవ లోకానికి తీరని లోటని, ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరపాలని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ మీడియా కన్వీనర్ పాస్టర్ జె.జె. సామ్యూల్ సన్ కోరారు. సోమవారం మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో ఐక్య క్రైస్తవుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పాస్టర్ జె జె సామ్యూల్ సన్ మాట్లాడుతూ, ప్రవీణ్ పగడాల మృతి రెండు తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే కాదు గాని ప్రపంచ వ్యాప్తంగా ఆయన మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, ఇది మతఛాందసవాదులు చేసిన కుట్రలో భాగమేనని ఆయన దుయబట్టారు. పగడాల ప్రవీణ్ మృతిపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలీసులు సమగ్ర విచారణ జరిపి, ప్రవీణ్ హత్యకు కారణమైన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి పరిణామాలు మరలా పునరావృతం కాకుండా రాష్ట్రంలో క్రైస్తవ మందిరాలకు, క్రైస్తవ పాస్టర్లకు తగు రక్షణ కల్పించి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సాంబయ్య, కాశయ్య, ఎల్లయ్య, మోటం శ్రీను, కాంపాటి సుధాకర్, జ్యోతి, ఉష, మల్లమ్మ, పిచ్చమ్మ, భాగ్యమ్మ, సాలమ్మ, వీరస్వామి, జయమ్మ, సుదర్శన్, మానస, రాజేష్, బాలాజీ, పురుషోత్తం, సాత్విక్, చిన్న రాజు, సురేష్, హెప్సిబ, పాస్టర్ ఇ. ఉదయ్, గ్రామ క్రైస్తవులు, యూత్ తదితరులు పాల్గొన్నారు.




## రంజాన్ సందర్భంగా హైదరాబాద్ కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ కలసిన మైనారిటీ సెల్ జిల్లా నాయకులు షేక్ అలీ!!




**అక్షర విజేత ,శివంపేట.**

సమాజంలో సమానత్వం, సోదరభావం, మతసామరస్యంతో అతి పవిత్ర రంజాన్ పండగను , మైనార్టీ సోదరులు , జిల్లాలోని ముస్లిం సోదరులందరికి మరియు మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ అలీ రంజాన్ పర్వదిన సందర్భంగా హైదరాబాద్ కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రామానాన్ని అనుసరించే ఇస్లామిక్ కేలండర్ తొమ్మిదవ నెల 'దీనిని పవిత్ర రంజాన్' మాసమని ముస్లిం సోదరులు భావిస్తారని ఆయన తెలిపారు. మానవుల మార్గ దర్శనం కోసం, సమాజంలో విలువల విస్తృత్రి కోసం "అల్లా" పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరింపజేశారని, అల్లాను వేడు కుంటూ ప్రశాంత వాతావర ణంలో, కుటుంబ సభ్యులతో ఆనందంగా సోమవారం రంజాన్ పండగను జరుపుకున్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్..





**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని వేములవాడ పట్టంలోని ఈద్గా వద్ద ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రంజాన్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో ప్రార్థనలు చేశారని రంజన్ పండగ దానం, సేవా స్ఫూర్తి వంటి అత్యున్నత విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. త్యాగం, కరుణ, శాంతి, ప్రేమ, సామరస్యాన్ని చాటే రంజాన్ పండుగను క్రమశిక్షణతో, ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముస్లీం సోదరులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి దిశగా సాగుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశానికి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామని, ముస్లిం సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## నాటక ప్రదర్శన కళాకారులకు సన్మానం

**అక్షర విజేత ఇల్లంతకుంట:**



మండలంలోని సోమవరంపేట గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన గత 20 రోజులుగా వేషధారణ కళాకారులకు అన్నాజీ సత్తయ్య గురువు శిక్షణ ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా(ఏ ఎం సి డైరెక్టర్ ) ఐరెడ్డి సురేందర్ రెడ్డిఆధ్వర్యంలో అన్నాజీ సత్తయ్య గురువును, కళాకారులను, ఇల్లంతకుంట మండల శాలివాహన సంఘం అధ్యక్షులు మూడ పెల్లి అశోక్, తదితరులు పాల్గొని సన్మానించడం జరిగింది,సోమవారం పేట గ్రామానికి చెందిన జానపద ఫోక్ సింగర్ గా గుర్తింపు వచ్చినటువంటి గైని శ్రీనివాస్ గౌడ్, రానున్న రోజుల్లో మంచి గాయకుడిగా పేరు తెచ్చుకోవాలని సన్మానించడం జరిగినది.

## సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడానికి సీఎం రేవంత్ రెడ్డి కుట్రా

**బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ యువజన వేగం అధ్యక్షులు ఈర్లపల్లి రాజు...**



**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని అందుకే తన వద్ద విద్యాశాఖ ను పెట్టుకున్నారని బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ యువజన వేగం అధ్యక్షులు ఈర్లపల్లి రాజు అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీకి సంబందించిన 400 ఎకరాల భూములను వేలం ద్వారా అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్.సి.యు విద్యార్థులపై విచక్షణ రహితంగా పోలీసులు జరిపిన లాటీ చార్జిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు అంటే భయమని ఉగాది పండుగ రోజున విద్యార్థులను అరెస్టు చేయడం అరాచకమని అన్నారు. ఉగాది పండుగ రోజు విద్యార్థులపై పోలీసులు దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఇచ్చిన గిఫ్ట్ అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును బలి తీసుకొని 400 ఎకరాలు అమ్మేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. విద్యార్థుల గళాన్ని అణిచివేయడం ప్రజాస్వామ్యానికి వెన్నుపోటుగా పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతులను అణగదొక్కడమే కాంగ్రెస్ విధానమా అని ఆయన ప్రశ్నించారు. యూనివర్సిటీల భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

# చందుర్తిలో ఘనంగా రంజాన్ వేడుకలు





**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

చందుర్తి మండల కేంద్రంలో సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. రంజాన్ పవిత్ర మాసంలో నెలరోజుల పాటు ఉపవాసాన్ని ఆచరించిన ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినం సందర్భంగా ఉదయాన్నే తమ సాంప్రదాయ దుస్తులను ధరించి ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆలింగణం (అలయ్ - బలయ్) చేసుకొని రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మాట్లాడుతూ ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండగ నిలుస్తుందని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరిపై అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.





## ఘనంగా రంజాన్ వేడుకలు



**అక్షర విజేత ఇల్లంతకుంట:**

మండల కేంద్రం తోపాటు మండలములోని పలు గ్రామాల్లో రంజాన్ పండుగ సందర్బంగా భక్తి శ్రద్దలతో నమాజ్ చేసుకున్నారు. అలాగే మండలంలోని రేపాక గ్రామములోని ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాసలు చెసి ఈరోజు రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ఈద్ గా వద్ద ప్రత్యక ప్రార్ధనలు చేశారు.మండల నూర్ బాషా సంఘం అధ్యక్షులు మొహమ్మద్ సలవొద్దీన్ మాట్లాడుతూ ముస్లిం కులస్థులకు రంజాన్ మాసం అత్యంత ప్రాముఖ్యత గల మాసం అని ఈనెల రోజులు లు పాటు ముస్లిం కులస్థులు ఉపవాస దీక్షలో ఉండి ఆ అల్లహ ను అందరు బాగుండాలని ఎలాంటి సమస్యలు రాకుండా చుడాలని నమాజ్ లో ప్రార్ధించడం జరుగుతుందని ఈ నెల రోజులు మాకు అన్ని విధాలుగా మాకు వెన్నుండి మాకు ఉపవాస దీక్షలు లో ఇఫ్తార్ విందు లు ఏర్పాటు చేసిన ఇతర కులస్థుల వారికి మా మండల నూర్ బాషా సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో మౌల్వి సాబ్ ముంశాద్,రేపాక గ్రామ శాఖ అధ్యక్షులు మహమ్మద్ మైమూద్, కులస్థులు మహమ్మద్ హుస్సేన్, యూసుఫ్,అలీమ్,సమీర్, నసీరొద్దీన్,హైమద్ హుస్సేన్, మహేబూబ్ అలీ, వలి, షబ్బీర్, సాధిక్ తో పాటు కులస్థులు పాల్గొన్నారు.



# అర్హులందరూ రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**



### 5వ తేదీలోగా కార్యాలయాల్లో అందజేయాలి
### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

జిల్లాలోని అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన్ మరియు పార్శి) లకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. అర్హత మరియు ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఓబిఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టల్

%ఫ్ట్రిజూ:7/స్త్రశీఎఎఎంఅవష.ఎస్త్రస్త్ర.స్త్రశీఇ.ఱఅ % ద్వారా దరఖాస్తు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థులు, పూరించిన దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, హార్డ్ కాపీ, అవసరమైన పత్రాలను జత పరిచి మండల ప్రజాపాలన సేవా కేంద్రం (గ్రామీణ ప్రాంతాలలో ఎంపీడీఓ కార్యాలయం) లేదా మున్సిపల్ కమిషనర్ (పట్టణ ప్రాంతాలు) లో సమర్పించాలని స్పష్టం చేశారు.

**అవసరమైన పత్రాలు ఇవే..**

ఆధార్ కార్డు.

రేషన్ కార్డు.

ఆదాయ ధృవీకరణ పత్రం.

కుల ధృవీకరణ పత్రం (తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేయబడినది).

శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు).

పట్టాదార్ పాస్ బుక్ (వ్యవసాయ పథకాలకు).

సదరం సర్టిఫికేట్ (పిడబ్ల్యుడి ల కోసం).

పాస్‌పోర్ట్ సైజు ఫోటో.

దుర్బల (బలహీన) సమూహ ధృవీకరణ పత్రం (మండల స్థాయి కమిటీ ధృవీకరించబడినది).

**ఆదాయ పరిమితి**

గ్రామీణ ప్రాంతాలు సంవత్సరానికి రూ. 1,50,000/-

పట్టణ ప్రాంతాలు సంవత్సరానికి రూ. 2,00,000/- (మునిసిపాలిటీలు, నగర పంచాయతీలు).

రేషన్ కార్డు వివరాలను దరఖాస్తు ఫారంలో ఇవ్వాలి మరియు రేషన్ కార్డు అందుబాటులో లేని సందర్భాలలో మాత్రమే, అభ్యర్థులు "మీ-సేవ" జారీ చేసిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలి.

**వయోపరిమితి :**

వ్యవసాయేతర పథకాలకు 21 - 55 సంవత్సరాలు (2024 సంవత్సరం జూలై 1 నాటికి)

వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు 21 - 60 సంవత్సరాలు (2024 సంవత్సరం జూలై 1నాటికి)

నిధుల కేటాయింపు, యూనిట్ ధర, సబ్సిడీ, బ్యాంకు లోన్..

**ఎకనామిక్ సపోర్ట్ స్కీములు..**

1) యూనిట్ ధర . 50,000/- వరకు 100 శాతం రాయితీ.

2) యూనిట్ ధర. 50,001/- నుండి %=o%.1,00,000/- వరకు

90 శాతం రాయితీ 10 శాతం బ్యాంకు లోన్

3) యూనిట్ ధర %=o%.1,00,001/- నుండి %=o%. 2,00,000/- వరకు 80 శాతం రాయితీ 20 శాతం బ్యాంకు లోన్

4) యూనిట్ ధర %=o%.2,00,001/- నుండి %=o%.4,00,000/- వరకు 70 శాతం రాయితీ 30 బ్యాంకు లోన్

5) దుర్బల (బలహీన) సమూ హం (%=o%.1,00,000/- వరకు)

100 శాతం రాయితీ (90 శాతం మరియు 10 శాతం ఈఎంఎఫ్)

6) చిన్న నీటిపారుదల (మైనర్ ఇరిగేషన్)

100 శాతం.. మిగతా వివరాలకు జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ

కార్యాలయంలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

## ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభోత్సవ ఆహ్వానం

**అక్షర విజేత మహేశ్వరం**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న "ఉచిత సన్న బియ్యం పథకం" ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనున్నందున, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ కేఎల్ఆర్, ఆదేశాల మేరకు ఏప్రిల్ 1, మంగళవారం ఉదయం 9:00 గంటలకు, ప్రతి గ్రామం, వార్డులో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టి,బీసీ, మైనారిటీ సెల్ నాయకులు అందరూ హాజరై ఈ మహెూత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించాలని కేఎల్ఆర్ ఆదేశించారు,మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గళ్ళ లాజర్





# అనిల్,చిరంజీవి కొత్త మూవీకి విక్టరీ క్లాప్

టాలీవుడ్ లో అపజయమెరగని డైరెక్టర్ గా అనిల్ రావిపూడి ఎంతో క్రేజ్ సంపాదించుకున్నాడు. ఈ ఏడాది విక్టరీ వెంకటేష్ తో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమా చేసి బ్లాక్ బస్టర్ అందుకున్న అనిల్ రావిపూడి తన తర్వాతి సినిమాను టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి తో చేయనున్నాడు.ఇవాళ తెలుగు కొత్త సంవత్సరం ఉగాది సందర్భంగా ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఘనంగా మొదలైంది. ఈ పూజా కార్యక్రమానికి టాలీవుడ్ లోని పలువురు ప్రముఖులు హాజరయ్యారు.షైన్ స్క్రీన్స్ బ్యానర్ లో సాహు గారపాటి , చిరంజీవి కూతురు సుస్మిత కొణిదెల ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మించనున్నారు. ఇవాళ తెలుగు కొత్త సంవత్సరం ఉగాది సందర్భంగా ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ఘనంగా మొదలైంది.ఈ కార్యక్రమానికి హీరో వెంకటేష్, నిర్మాతలు అశ్వినీదత్, అల్లు అరవింద్, దిల్ రాజు, సురేష్ బాబు, నాగవంశీ, మైత్రీ నవీన్, రవి హాజరయ్యారు.డైరెక్టర్లు రాఘవేంద్రరావు, వంశీ పైడిపల్లి, బాబీ, శ్రీకాంత్ ఓదెల, వశిష్ఠ తో పాటూ స్టార్ రైటర్ విజయేంద్ర ప్రసాద్ కూడా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.దిల్ రాజు, శిరీష్ స్క్రిప్ట్ ను నిర్మాతలైన సాహు, సుస్మితకు అందించగా, రాఘవేంద్రరావు, అల్లు అరవింద్ కలిసి కెమెరా స్విచ్చాన్ చేసి సినిమాను మొదలుపెట్టారు.ముహూర్తపు సన్నివేశానికి విక్టరీ వెంకటేష్ క్లాప్ కొట్టి మెగా157ను గ్రాండ్ గా లాంచ్ చేశారు. పూజా కార్యక్రమాలు అనంతరం హాజరైన గెస్టులంతా మెగా157 టీమ్ తో ఫోటోలు దిగారు.

ఈ సినిమాను అనిల్ తనదైన కామెడీ, యాక్షన్ తో రూపొందించినట్టు తెలుస్తోంది. మెగా157లో చిరంజీవి తన అసలు పేరైన శంకర్ వరప్రసాద్ పాత్రలో నటించనున్నట్టు అనిల్ రావిపూడి ఆల్రెడీ కన్ఫర్మ్ చేశాడు.




# ఆ రోజే ఆర్య-2 రీ రిలీజ్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన ఆర్య సిరీస్ కు స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉంది. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కించిన ఈ సినిమా బన్నీ కెరీర్ ను మార్చేసింది. ఓవర్ నైట్ స్టార్ ను చేసేసింది. అక్కడి నుంచే బన్నీ స్టార్ హీరోల లిస్టులో చేరిపోయాడు. అందుకే ఆర్య సినిమా గురించి ప్రతి ఈవెంట్ లో చెబుతూనే ఉంటాడు. అయితే ఈ సినిమాకు సీక్వెల్ గా ఆర్య2 వచ్చింది. ఆదిత్య ఆర్ట్స్ పతాకంపై బీవీఎస్ ఎన్ ప్రసాద్ సమర్పణలో ఆదిత్యబాబు నిర్మించిన ఈ మూవీ ప్రేక్షకులను ఆ స్థాయిలో ఆకట్టుకోలేదు. కానీ క్లాసికల్ మూవీగా నిలిచింది. అయితే ఈ సినిమాను ఇప్పుడు రీ రిలీజ్ చేయబోతున్నారు. ఏప్రిల్ 8న అల్లు అర్జున్ పుట్టిన రోజు ఉంది. ఆయన బర్త్ డే సందర్భంగా ఏప్రిల్ 5న ఈ సినిమాను రీ రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సినిమాను హైదరాబాద్ లోని కొన్ని ఏరియాల్లో మాత్రమే రిలీజ్ చేస్తున్నట్టు సమాచారం. ఇప్పుడు టాలీవుడ్ లో రీ రిలీజ్ ల ట్రెండ్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే బన్నీకి సంబంధించిన రెండు సినిమాలు రీరిలీజ్ చేశారు. ఆ నడుమ రీ రిలీజ్ లకు కొత్త డిమాండ్ తగ్గింది. కానీ ఫ్యాన్స్ కు కొన్ని సినిమాలు ఫేవరెట్ ఉంటాయి. ఆర్య2 మ్యూజికల్ గా పెద్ద హిట్ అయింది. కాబట్టి ఈ సినిమాను కూడా ఆదరించే అవకాశాలు ఉన్నాయని మేకర్స్ భావిస్తున్నారంట.

# మళ్లీ మెగాఫోన్ పట్టనున్న తనికెళ్ల భరణి

13ఏండ్ల విరామం తర్వాత మెగాఫోన్ పట్టనున్నారు రచయిత, నటుడు తనికెళ్ల భరణి. ఆయన దర్శకత్వంలో వచ్చిన 'మిథునం' సినిమా వాణిజ్యపరంగా విజయాన్ని అందుకోవడమే కాక, విమర్శకుల ప్రశంసలందుకున్నది. పలు అవార్డులను కూడా గెలుచుకున్నది. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ ఆయన ఓ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. శ్రీవిశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ తన కొత్త సినిమాను ప్రకటించారు తనికెళ్ల భరణి. సినిమాకు కథ ప్రకారం 20 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసుండే ఎనిమిది మంది యువనటీనటులు అవసరం అనీ, వారికోసం కాస్టింగ్ కాల్ నిర్వహించనున్నట్టు తనికెళ్ల భరణి తెలిపారు.





# 'ఆదిత్య 369' ఓ అద్భుతం

ఈ సినిమా చేయడానికి నాన్నగారే నాకు స్ఫూర్తి. రొటీన్‌కి భిన్నమైన సినిమా చేయాలనే ఉద్దేశ్యంతోనే 'ఆదిత్య 369' చేశాను. ఎస్పీబాలుగారు, నిర్మాత కృష్ణప్రసాద్‌గారు సారథులై నడిపించారు. ముందు చూపుతో ఆలోచించి సింగీతం శ్రీనివాసరావుగారు చేసిన అద్భుతం ఈ సినిమా. జనరేషన్స్ మారుతున్నా ఇంకా 'ఆదిత్య 369'ని ఇష్టపడుతూనే ఉన్నారంటే ఆ సినిమా గొప్పతనం అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమా సీక్వెల్‌కి సంబంధించిన కథ కూడా పూర్తయింది. ఇక మొదలుపెట్టడమే ఆలస్యం. దేశంలోని తొలి టైమ్ ట్రావెల్ మూవీగా చరిత్ర సృష్టించిన సినిమా ఇది' అని నందమూరి బాలకృష్ణ అన్నారు. ఆయన కథానాయకుడిగా 1991లో రూపొందిన క్లాసిక్ మూవీ 'ఆదిత్య 369'. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 4న రీరిలీజ్ కానుంది. ఈ సందర్భంగా రీరిలీజ్ ఈవెంట్‌ని ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసినందుకు దర్శకులు అనిల్ రావిపూడి, కె.ఎస్.రవీంద్ర ఆనందం వ్యక్తం చేశారు. ఇంకా నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్, బాబుమోహన్ మాట్లాడారు.

టాలీవుడ్‌లో చాలా తక్కువమంది తెలుగమ్మాయిలు ఉన్నారు. అందులో వైష్ణవి చైతన్య ఒకరు. ఒక యూట్యూబర్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది వైష్ణవి చైతన్య. షార్ట్ ఫిల్మ్స్, వెబ్ సిరీస్.. ఇలా అన్నింటిలో తన యాక్టింగ్‌తో మంచి గుర్తింపు సాధించింది. యూట్యూబ్‌లో వైష్ణవి యాక్టింగ్‌కు మూవీ మేకర్స్ ఫిదా అయ్యారు. అలా సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేస్తూ వెండితెరపై కూడా తన అదృష్టాన్ని పరీక్షిం

# పెళ్లికూతురిలా వైష్ణవి

చుకోవడం మొదలుపెట్టింది వైష్ణవి చైతన్య. అప్పుడే తనకు 'బేబి' అనే సినిమాలో హీరోయిన్‌గా అవకాశం వచ్చింది. 'బేబి'లో హీరోయిన్‌గా నటించిన తర్వాత వైష్ణవి చైతన్య కెరీరే మలుపు తిరిగింది. ప్రస్తుతం వైష్ణవి చైతన్య పేరు చెప్తే ప్రేక్షకులు గుర్తుపడుతున్నారు. అలా సోషల్ మీడియాలో కూడా వైష్ణవి చైతన్య ఫాలోయింగ్ పెరిగిపోయింది. తాజాగా పెళ్లికూతురిలా ముస్తాబయ్యి వైష్ణవి చైతన్య షేర్ చేసిన ఫోటోలకు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు.





# కీర్తి సురేష్ కిర్రాక్ లుక్

ప్రముఖ హీరోయిన్ కీర్తి సురేష్.. తాజాగా బ్లాక్ కలర్ శారీలో కనిపించి అందాలతో ఆకట్టుకుంది. అసలే అందానికి కేరాఫ్ అడ్రస్ గా మారిన ఈమె ఇలా బ్లాక్ శారీలో దర్శనం ఇవ్వడంతో అభిమానులు సైతం ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు. వయ్యారంగా నడుము చూపిస్తూ.. ఫోటోలకు ఫోజులిచ్చిన తీరు చూస్తే ఎంతటి వారైనా సరే ఫిదా అయిపోవాల్సిందే. ఇక ఉగాది పండుగ సందర్భంగా ఇలా గ్లామర్ ఫోటోలు షేర్ చేయడంతో.. అభిమానులు సైతం ఈమెపై పలు రకాల కామెంట్లు చేస్తున్నారు. ఇక తాజాగా కీర్తి సురేష్ ఒకవైపు వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తూనే మరొకవైపు వైవాహిక బంధాన్ని సంతోషంగా గడిపే ప్రయత్నం చేస్తోంది. మరొకవైపు వరుస సినిమాలు ప్రకటిస్తూ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది ఈ ముద్దుగుమ్మ.

ప్రముఖ అందాల తార పూజా హెగ్డే గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందంతో, అభినయంతో అభిమానులను ఆకట్టుకుంది. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ ఫోటోలను షేర్ చేస్తూ రచ్చ చేసే ఈమె తాజాగా మరో ఫోటోషూట్ తో యువతను ఉక్కిరిబిక్కిరి చేసింది. పై భాగాలు చూపిస్తూ చెక్స్ కలిగిన షార్ట్ గౌనులో అందాలతో అదరహో అనిపించింది. ముఖ్యంగా హీట్ పుట్టించేలా అందాలు చూపిస్తూ ముద్దుల తో రెచ్చిపోయింది ఈ ముద్దుగుమ్మ. పూజా హెగ్డేను ఇలా చూసిన అభిమానులు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. సినిమాలలో అవకాశాల కోసమే ఈమె ఇలా గ్లామర్ గా ఫోటోలు షేర్ చేస్తోందని , నెటిజన్స్ కూడా కామెంట్లు చేస్తూ ఉండడం గమనార్హం.



# ముద్దు ముద్దుగా బుట్టబొమ్మ